# ఈ పాపం ఎవరిది..?



డ్రైనేజీ నీటితో ధ్వంసం అయిన ఇళ్ళు, నిరుపయోగంగా శిధిలమైన వైనం..



ఎంబరి ఆంజనేయులు ఆధ్వర్యంలో బాధితుల ప్ల కార్డుల ప్రదర్శనతో, నిరసన ర్యాలీ..

## ఈ డ్రైనేజీ సమస్యకు.. ఎవరు బాధ్యత వహిస్తారు..?

దుండిగల్ మున్సిపల్ పరిధి మల్లంపేట్‌లో డ్రైనేజీ సమస్యతో,ప్రజలు సతమతం అవుతున్న తీరుపై ఎవరిని నిందించాలి..? ఎవరిని ప్రశ్నించాలి..? బడా బడా ఇంజనీర్లు ఉన్న మన అధికార వ్యవస్థలో.. మంచినీటి సరస్సులు సైతం మురికి కూపంగా మార్చుతున్న వారిని ప్రశంసించాలా.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల వైఫల్యంతో పలు కాలనీలకు చెందిన డ్రైనేజీ వ్యవస్థను..! స్వచ్ఛమైన నీరుగల చెరువుల్లోకి మళ్ళించి, చెరువు నీరుతో పాటు, భూగర్భజలాలు కలుషితం అవుతుంటే నీటిపారుదల శాఖ మౌనం వహిస్తుంది.. ప్రణాళికలేని, పట్టణ ప్రణాళిక ఇష్టానుసారంగా అక్రమ కట్టడాలను విచ్చలవిడిగా ప్రోత్సాహించడం.. రెండు అంతస్తుల పర్మిషన్‌తో అదనంగా మూడు అంతస్తుల నిర్మాణానికి సహకరించడం.. దీంతో డ్రైనేజీ నీటి వ్యవస్థ స్థాయికి మించి ప్రవహించడమే మల్లంపేట్ సర్వే నెం. 294 కాలనీ మునకకు ప్రధాన కారణం.. మరోవైపు సంబంధిత అధికారుల బాధ్యతా రహితం మెండుగానే ఉంది.. దుండిగల్ మున్సిపల్ అధికారులైనా..! నిజాంపేట్ అధికార యంత్రాంగం అయినా, నిర్లక్ష్య ధోరణితో విధులు నిర్వర్తిస్తున్నారు.. హైడ్రా అధికారులు వచ్చిన ఆ కొద్దిసేపు మాత్రమే హాజరు కావడం, ఆతర్వాత అదే నిర్లక్ష్యం..

-

**చెన్నం చెరువు డ్రైనేజీ నీటితో, వర్షాలు లేకపోయినా..! ఈ మురికినీటి ప్రవాహం ఏరులా పారుతంది.. చెన్నంచెరువు సర్‌ప్లస్ నీరు, అలుగు ద్వారా, మల్లంపేట్ సర్వే నెం.294 కాలనీలో డ్రైనేజీ ప్రహించి సుమారు 8-9 ఇండ్లు మురికినీటి ముంపుతో ప్రజలు ఖాళీచేసి వెళ్ళిపోయారు.. ఈ 294 కాలనీ ఆనుకుని ఉన్న మాదాసు రామచంద్రయ్య కాలనీలో 200 ఇండ్లు,, సారా అశోక్ వెంచర్ కాలనీలో 190 కుటుంబాలు డ్రైనేజీ నీరుతో బోరుబావులు కలుషితం అయ్యాయి.. దీంతో మంగళవారం బీజేపీ నేత ఎంబరి ఆంజనేయులు ఆధ్వర్యంలో సమస్యలు ఎదుర్కొంటున్న పలు కాలనీల ప్రజలు, తమ సమస్యను పరిష్కరించాలని ప్ల కార్డు ప్రదర్శనతో నిరసన ర్యాలీ నిర్వహించారు..**

మొదటి

**పేజి తరువాయి**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో.. నగరం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని భావించాం.. నీళ్ళు, నియామకాలు, అంటూ పెద్ద పెద్ద డైలాగులతో నేతల ప్రసంగాలకు.. వారి చేతలకు పొంతన లేకుండా పోయింది.. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, స్వార్ధ రాజకీయలతో..! ఎవరి దోపిడి వారిది..! పరిపాలన సౌలభ్యం పేరుతో, జిల్లాలు, మండలాలు, గ్రామపంచాయతీల విభజన జరిగినప్పటికీ..! ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.. ప్రభుత్వ భూముల కబ్జాలు..! చెరువులు కుంటలు, గొలుసుకట్టు కాలువలు, పలుకుబడితో ఆక్రమించడం.. అవాతరాలు ఏర్పడితే, రూ.కోట్లు వెదజల్లడం.. అభివృద్ధి అంటే ఇదేనా..! రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఉన్న కొందరికి పదవులు సమకూర్చడం కోసమే ఈ విభజన కార్యక్రమం మొదలు పెట్టారనే విమర్శలు లేకపోలేదు.. పార్టీలని నమ్మిన వారికోసం మరిన్ని, విభజన ప్రతిపాదనలు విజయవంతం కావాలని కోరుకుందాం..! కానీ.. మీ పరిపాలనతో ప్రజలకు ఏదో మేలుచేస్తారనే నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకం వమ్ము కకుండా చూడండి.. నిజాంపేట్ కార్పోరేషన్ అధికారుల నిర్వాకంతో.. దుండిగల్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి మల్లంపేట్‌లోని పలు కాలనీలకు చెందిన సుమారు 400 కుటుంబాల సమస్యను తక్షణమే పరిష్కరించండి..

## చెరువులోకి డ్రైనేజీ విడుదలతో.. భూగర్భజలాలు కలుషితం..

ప్రణీత్ అంటీలియా, ఎస్ఆర్ఆర్ కాలనీ, 21 వెంచర్, రెజినియా అపార్ట్‌మెంట్, హరితవనం కాలనీ, డ్రైనేజీ నీరు మొత్తం మొండికుంట చెరువులోకి ప్రవహిస్తుండగా.. డ్రైనేజీ నీటితో, వర్షపు నీరుచేరి మొండికుంటను ముంపు నుండి కాపాడటానికి నిజాంపేట్ కార్పోరేషన్ పరిధిలోని మొండికుంట చెరువు కట్టను తవ్వడంతో,..! ఆ ప్రభావం దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్ గ్రామంపై పడింది.. మొండికుంట కట్ట తవ్వకంతో, చెరువులో నీరు నిలిచేందుకు అవకాశం లేదు.. దీంతో డ్రైనేజీ నీరు మొత్తం,
మల్లంపేట్ కొత్తకుంట చెరువులోకి చేరుతుంది..కొత్తకుంట నుండి పివిఆర్ మెడోస్ కాలనీ మీదుగా, చెన్నం చెరువులోకి డ్రైనేజీ వచ్చి చేరుతుందని.. బాచుపల్లిలోని అతిపెద్ద క్రాంతి నగర్ కాలనీ డ్రైనేజీ సైతం చెన్నం చెరువులోనే కలుస్తుందని బీజేపీ నేత ఎంబరి ఆంజనేయులు ఆరోపించారు.. చెరువుల్లోకి డ్రైనేజీ మురికినీటి చేరికతో భూగర్భజలాలు పూర్తిగా కలుషితం అవుతున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు..




మీడియాతో బీజేపీ నేత ఎంబరి ఆంజనేయులు..


# కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలి

- మొదటి పేజి తరువాయి

పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని చెప్పారు. హైదరాబాద్ మహానగర అభివృద్ధిపై కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాతబస్తీ మెట్రో, మూసీ రివర్ ఫ్రంట్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు.

"విపరీతమైన కాలుష్యంతో దిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌లో తలెత్తకూడదు. కోర్ సిటీలోని కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి. నిర్మాణ రంగ వ్యర్థాలను నగరంలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చర్యలు తీసుకోవాలి. నగరంలోని మంచినీరు, మురుగు నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి. మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా కొత్వాల్‌గూడ జంక్షన్‌లో ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలి. మూసీపై బ్రిడ్జ్ కం బ్యారేజీకి ప్రణాళికలు రూపొందించాలి. జూపార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హోటల్ నిర్మించాలి"అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు జయేష్ రంజన్, మాణిక్ రాజ్, ఇలంబర్తి, శ్రీదేవి, సర్ఫరాజ్ అహ్మద్, ఆర్.వి.కర్ణన్, రంగనాథ్, కే.శశాంక, అశోక్ రెడ్డి, ఎన్.వి.ఎస్.రెడ్డి, నరసింహారెడ్డి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## 'తాగి దొరికితే కేసు పెడతావా..?' నల్గొండ పీఎస్‌లో నిప్పంటించుకున్న మందు బాబు!



**హైదరాబాద్ పెన్ పవర్:** గంజాయి, మద్యం మైకంలో కొందరు యువత రోడ్లపై అర్ధరాత్రి హల్‌చల్ చేస్తుండటంతో నల్గొండ పోలీసులు ఈ అంశాన్ని సీరియస్?గా తీసుకున్నారు. ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు సోమవారం రాత్రి DVK రోడ్?లో వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేశారు. అయితే.. ఈ టెస్ట్?లో ఒక తాగుబోతు ఫుల్?గా మద్యం తాగి దొరికిపోయాడు. రావిళ్ల నర్సింహా అనే వ్యక్తికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా.. 155mg/100ml ఆల్కహాల్ రీడింగ్ చూపించింది.

దీంతో.. నర్సింహా అనే ఈ మందుబాబుపై ఎస్ఐ సైదులు కేసు నమోదు చేశారు. నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్?కు తరలించారు. అయితే.. తాగిన మైకంలో ఉన్న నర్సింహా తనపై కేసు ఎలా నమోదు చేస్తావని నానా రచ్చ చేశాడు. పెట్రోల్ పోసుకొని నల్గొండ 1 టౌన్ పోలీసు స్టేషన్ లోపలికి వెళ్లాడు. పార్కింగ్ స్థలంలోనే హోంగార్డ్ ప్రవీణ్ అడ్డుకునే ప్రయత్నం చేశాడు. హోం గార్డ్ తన దగ్గరికి వస్తుండటం గమనించిన.. నర్సింహా లైటర్?తో నిప్పంటించుకున్నాడు. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్స్ భయపడ్డారు. వెంటనే తేరుకొని బెడ్ షీట్ కప్పి అంజత్ అనే కానిస్టేబుల్ మంటలు ఆర్పేశాడు. చికిత్స నిమిత్తం వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆత్మహత్యాయత్నం చేసుకున్న నర్సింహా పరిస్థితి సీరియస్?గా ఉంది. అతనిని కాపాడే క్రమంలో హోంగార్డ్ ప్రవీణ్ చేతులకి గాయాలయ్యాయి. పోలీస్ అధికారుల విధులను అడ్డగించి, అర్ధరాత్రి తాగిన మైకంలో ఆత్మహత్య యత్నానికి పాల్పడిన రావిళ్ల నర్సింహాపై పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు మరో కేసు కూడా నమోదు చేశారు.

## హైదరాబాద్‌లో ఇలాంటోళ్లు కూడా ఉన్నారా..? మాదాపూర్ సిద్దిక్ నగర్‌లో ఏమైందంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్దిక్ నగర్‌లో మంగళవారం మాదాపూర్ డీసీపీ వినీత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో ఒక దొంగను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో సుమారు 300 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ తనిఖీల్లో పోలీసులు పెద్ద మొత్తంలో నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వాటిలో గుట్కా ప్యాకెట్లు, భారీగా మద్యం సీసాలు, అలాగే అక్రమంగా నిల్వ ఉంచిన 40 గ్యాస్ సిలిండర్లు ఉన్నాయి. వీటితో పాటు, సరైన పత్రాలు లేని 40 బైక్‌లు, ఒక కారు, మరియు ఒక ఆటోను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు మరియు అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి పోలీసులు చేపట్టిన ఈ చర్య స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. స్వాధీనం చేసుకున్న వస్తువులు మరియు అరెస్ట్ చేయబడిన దొంగపై తదుపరి విచారణ కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. ఇలాంటి ఆపరేషన్లు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని డీసీపీ వినీత్ స్పష్టం చేశారు.

హైదరాబాద్ సిటీలోని పలు ప్రాంతాల్లో గత నెలలో కూడా పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్?లోని నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వినాయక్ నగర్?లో సుమారు160 మంది పోలీస్ సిబ్బందితో ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు.

తనిఖీలలో భాగంగా 51 బైకులు, అనుమతి లేకుండా అమ్ముతున్న 32 లీటర్ల మద్యాన్ని, నిషేధిత గుట్కా ప్యాకెట్లను పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి డీసీపీ పద్మజా రెడ్డి మాట్లాడుతూ బస్తీలలో అన్నిచోట్ల పోలీసులతో కలిసి కాలనీ వాసులు సీసీటీవీ ఏర్పాటు చేసుకోవాలని.. తద్వారా జరుగుతున్న నేరాలను తగ్గించే ప్రయత్నం చేయవచ్చుని సూచించారు.

